విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 11 ఫిబ్రవరి 2025 8 పేజీలు

పరిసరాలు కంపు

పురపాలక కార్యాలయం ఇంపు

- వ్యర్థాలతో కంపుకొడుతున్న బాపట్ల పట్టణం
- చెత్త నిల్వలు తొలగించటంలో నిర్లక్ష్యం
- వ్యర్థాలు తిని మృత్యువాత పడుతున్న గోవులు
- పందులు, కుక్కలు స్వైరవిహారం
- చెత్తతో నిండిన డ్రైనేజీలు
- పురపాలక సంఘ కార్యాలయం ఆధునీకరణపైనే అధికారుల ఆసక్తి
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :

బాపట్ల పట్టణ వీధులు చెత్త వ్యర్థాలతో కంపు కొడుతున్నాయి. డ్రైనేజీల్లో పుడికతీతలు చేయకపోవటంతో వ్యర్థాలతో నిండి మురుగు పారుదల లేకపోవటంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. ముక్కు మూసుకుని రోడ్లను దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలో ప్రధాన వీధుల్లో తప్ప ఎక్కడా చెత్తను తీస్తున్న దాఖలాలు కనపడటం లేదు. శృంగారపురం, వివేకానందకాలనీ, రాజీవ్‌గాంధీకాలనీ, తవ్వకాలువ, వెంగళవిహార్‌లో అధికంగా చెత్తవ్యర్థాలు రోడ్ల వెంట దర్శనమిస్తున్నాయి. రోడ్ల వెంట ఉన్న చెత్తవ్యర్థాలు ప్లాస్టిక్ కవర్‌లు గోవులు తినటం వలన అనారోగ్యానికి గురై మృతిచెందుతున్న సంఘటనలు ఉన్నాయి. మరో వైపు పందులు, కుక్కలు వ్యర్థాలను తిని వీధుల్లో బాటసారులపై దాడికి పాల్పడుతున్న సంఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. జనవాసాల మధ్యలో తిరుగుతూ పరిసరాలు అపరిశుభ్రపరుస్తున్నాయి. అధికారులు తూతూమంత్రంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతూ ఫోటో ఫోజులకు మాత్రమే పరిమితమవుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శృంగారపురంలో డ్రైనేజీలో కొన్ని నెలలుగా మురుగునీరు పారుదల లేక దుర్గంధం వెదజల్లుతుంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. చెప్పినప్పుడు ఈ కొట్టి ఊరుకుంటున్నారే కానీ సమస్య మాత్రం పరిష్కారం చేయటం లేదు. మురుగునీటిపై దోమలు ఉధృతి అధికంగా ఉండి దోమల దాడికి జ్వరాల పడుతున్న సందర్భాలు ఉన్నాయి. అయినా అధికారుల్లో మాత్రం ఎటువంటి చలనం

మిగతా 2 లో ...

వెట్టి చాకిరీ నిర్మూలనకు కృషి చేయాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వెట్టి చాకిరీ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులతో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీని, ప్రచార వాహనాన్ని ప్రకాశం భవనం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1976వ సంవత్సరం ఫిబవరి 9వ తేదీన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం అమలులోనికి వచ్చిందన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఫిబవరి 9వ తేదీని వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజలకు వెట్టి చాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే, జిల్లాలో వెట్టి చాకిరీకి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా ఒక ప్రచార వాహనం కూడా ఏర్పాటు చేశామన్నారు. వెట్టి చాకిరీ చట్టప్రకారం నేరం అన్నారు. దీనిని ఎవ్వరూ

మిగతా 2 లో ...

ఉపాధి హామీ పనుల్లో పురోగతి ఉండాలి

కలెక్టరు ఏ తమీమ్ అన్సారియా

5లో

- భూముల రీసర్వేను పరిశీలించిన జేసీ

8లో

బబ్బేపల్లికొండను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

8లో

సొంతింటి కల సాకారం చేయని ప్రభుత్వాలు

విశాలాంధ్ర-ఒంగోలు :

ఒంగోలు నగరంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలములు ఇవ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ, సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఏండ్ల తరపడి పేదల సొంత ఇంటి కల, కలగానే ప్రభుత్వాలు పాలకులు మిగిల్చారన్నారు. వేరే జిల్లాల నుండి బతుకు దెరువు కోసం వచ్చి ఆటో కార్మికులుగాను, ముఠా కార్మికునిగాను, రకరకాల పనులు చేసుకొని జీవించే పేదవానికి 2 సెంట్లు స్థలము ఇవ్వటానికి పాలకులు అధికారులు శ్రద్ధచూపటం లేదని, అగ్ర వర్గాలకు, పెట్టుబడిదారులకు, ప్రభుత్వ భూములు కట్టపెడుతున్నారన్నారు. ఈ పాటేకే ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని ఉన్న కార్మిక నగర్, దత్తాత్రేయ కాలనీ, సరళ దేవి నగర్‌లకు పట్టాలు ఇవ్వాలని, నగరంలో పేదలను గుర్తించి ఇండ్లస్థలాలు ఇవ్వాలని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు సిపిఐ పార్టీ పేదలకోసం పేదలకు అండగా ఉంటుందని ప్రతి లబ్ధిదారులకు 2సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేసారు. నగర కార్యదర్శి కొత్త కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల తహశీల్దార్ పేదల పక్షాన కాకుండా వ్యాపారుల పక్షాన ఉంటున్నారని, పేదల గురించి మాట్లాటం లేదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌డి సర్దార్. సలార్, పోలేరయ్య ప్రమీల. పోలమ్మ పాల్గొన్నారు.

పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి

- కార్పొరేట్లకు వేల ఎకరాలు కట్టబెడుతున్న ప్రభుత్వాలు
- పేదలకు ఇవ్వడానికి భూములు లేవా..?
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల :

కార్పొరేట్‌లకు వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఇస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేదలకు ఇవ్వడానికి భూములు దొరకట్లేదా అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్ అన్నారు. సోమవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద నుంచి ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాలు లేని పేద మహిళలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్, మేడ వెంకట్రావులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీ తక్షణమే అమలు పరచాలన్నారు. పేద మహిళలకు కావాల్సింది జీఓలు కాదని ఇచ్చిన జీఓను అమలు చేయాలన్నారు. మూడు నెలల క్రితం ఐదు వందలకుపైగా ఇళ్ళు లేని పేదలు ఇంటి స్థలాలు కేటాయించాలని నియోజకవర్గంలోని సచివాలయాలలో దరఖాస్తులు అందజేస్తే నేటికీ అధికారులు ఇచ్చిన దరఖాస్తులపై కనీసం విచారణ చెయ్యలేదని

మిగతా 2 లో ...

ఎస్ఐగా త్యాగరాజు

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండ మండల నూతన ఎస్ఐగా టి.త్యాగరాజు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు ఒన్‌టౌన్ స్టేషన్‌లో ఎస్ఐ పని చేస్తూ ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశాలపై దొనకొండ ఎస్ఐగా బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు కాపాడతామని తెలిపారు. పలువురు ప్రముఖులు, మండల నాయకులు ఎస్ఐ త్యాగరాజును కలిసి ఘనంగా ఆహ్వానం పలికారు.

నులి పురుగుల మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - తాళ్లూరు: జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం తాళ్లూరు పీహెచ్సీ వైద్యాధికారి ఖాదర్ మస్తాన్ బి తాళ్లూరులోని ఎబీసీ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. వెలుగువారిపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు పోలం రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నులి పురుగుల మాత్రలు పంపిణీ చేసారు.

బాదుల్లా మృతికి సంతాపం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కంకణంపాడుకు చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు కారుమంచి సిద్దయ్య తండ్రి బాదుల్లా గడ్డి జొన్నకు నీళ్లు పెడుతూ కరెంట్ షాక్ తగిలి మృతి చెందారు. విషయం తెలియడంలతో టీడీపీ నాయకులు బాదుల్లా పార్థీవదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. జరిగిన ప్రమాదంను స్థానిక శాసన సభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, కనిగిరి మండల టీడీపీ నాయకులు, భారాయి మామ్,స్థానిక నాయకులు బొప్పారాజు లక్ష్మీ నారాయణ, పోకల పుల్లారెడ్డి, ఖాజా, మాల్యాద్రి ఉన్నారు.

పరిసరాలు కంపు..

(మొదటిపేజీ తరువాయి)

లేదు. మున్సిపాలిటిలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించే అధికారుల కంటే షో చేసే అధికారులే ఎక్కువగా కనిపిస్తున్నారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

– పట్టణ ప్రజలు దోమలతో వీధుల్లో ఉన్న దర్గంధంతో ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం పురపాలక సంఘ కార్యాలయం ఆధునీకరణ పనుల్లో ఉత్సాహంగా ఉన్నారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి కార్యాలయంలో హంగు ఆర్భాటాలకు ప్రజాధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుచేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రజలకు ఉపయోగమైన అవసరాల కోసం నిధులు లేవని చెప్పి తప్పించుకుంటున్న అధికారులు కార్యా లయంలో ఆధునీకరణ పేరుతో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని పు:రప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి బాపట్ల పట్టణంలోని వీధుల్లో చెత్తనిల్వలు వెంటనే తొలగించి డ్రైనేజీల్లో ఉన్న మురుగు పారుదల జరిగేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కొణిజేడు కొండలను అక్రమార్కుల నుండి కాపాడండి

విశాలాంధ్ర-ఒంగోలు :

కొండెపి నియోజకవర్గంలోనే టంగుటూరు మండలం కొనిజేడులో అక్రమ మైనింగ్ ట్రావెల్ తవ్వకాలు జరుగుతుందని వాటిని అరికట్టడానికి ఒంగోలు కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ ఓబులేసును కలిసి వినతి పత్రం తాను పర్యటించిన వివరాలు, పత్రికలలో వచ్చిన కథనాలు సమర్పించారు. రాత్రి పగళ్ళు తేడా లేకుండా పదుల సంఖ్యల్లో టిప్పర్లుతో అనుమతులు లేని అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసి ప్రభుత్వ ఆస్తులు కొల్లగొడుతున్నారని, పర్యావరణాన్ని మంట కలుపుతున్నారని, పెద్ద పెద్ద గుంటలు చేసి వర్షాకాలంలో వాటిలోకి నీరు చేరి పశువులు రైతులు పసిపిల్లలు అందులో పడి మృత్యువాత పొందే ప్రమాదం ఉందని తెలిపారు. మైనింగ్ జరిగిన ప్రదేశాన్ని తాను సందర్శించానని సతీష్ తెలిపారు. నేను వెంటనే రెండు టిప్పర్లు హడావుడిగా సీజ్ చేసి జిల్లా రవాణా కేంద్రంలో పెట్టారు రోజు పదుల సంఖ్యలో టిప్పర్లలో తరలిపోతూ ఉంటే కేవలం రెండు బండ్లు సీజ్ చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. మైనింగ్ చెక్‌పోస్ట్ ఉన్న అలంకారప్రాయం మాత్రమేనని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సతీష్ తెలియజేశారు వివరాలన్నీ విన్న డీఆర్ఓ ఓబులేసు సంబంధిత మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్‌కు విషయాన్ని అప్పగించారు. అనంతరం మైనింగ్ డిడి టి.రాజశేఖర్ తాను ఇచ్చిన వివరాలన్నీ తీసుకొని అక్రమార్కులు చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.

నామమాత్రం తనిఖీలు ఉండి మైనింగ్ మళ్లీ జరిగితే రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తానని కాంగ్రెస్ నాయకులు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగే అక్రమ మైనింగ్ విషయాలు కూడా అధికారుల దృష్టికి సతీష్ తీసుకువెళ్లారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

12న మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని వర్ధంతి



విశాలాంధ్ర-పామూరు :

కనిగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 8వ వర్ధంతిని ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఇరిగినేని కుటుంబ సభ్యులు సోమవారం తెలిపారు. బుధవారం మండలంలోని బొట్లగూడూరు విగ్రహం వద్ద ఉదయం 11:00 గంటలకు, మోపాడులో ఘాట్ వద్ద 11:30 గంటలకు జరుగును. కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొననున్నారు. ఇరిగినేని అభిమానులు, కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. చిత్తశుద్ధితో ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని పట్టణంలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలం పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రికార్డులలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు జీఓ ఇచ్చారు కానీ వాస్తవంలో ప్రజలకు సెంటు స్థలం కేటాయించలేదన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఇళ్లులేని పేదలకు తక్షణమే స్పందించి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐ చీరాల నియోజకవర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్ మాట్లాడుతూ కార్పొరేట్లకు వేల ఎకరాలు కేటాయిస్తున్న ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.పేదల పక్షాన ఉదాసీన వైఖరి సరికాదని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేదల పక్షాన పోరాడేందుకు సిద్ధమన్నారు.పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం చీరాల ఆర్డీఓ చంద్ర శేఖర్ నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్ర శేఖర్ నాయుడు మాట్లాడుతూ ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించిన పేదలందరికీ దరఖాస్తులను విచారణ చేయిస్తామని తక్షణమే సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామన్నారు. ముందుగా చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద బయలుదేరిన ర్యాలీ చీరాల గడియార స్తంభం,గర్ల్స్ హైస్కూల్,ముంతవారి సెంటర్ మీదుగా ఎర్రజెండలతో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు ఆచ్యుతుని బాబూరావు, ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ కార్యదర్శి బాసి పైడయ్య, సీపీఐ చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, చీరాల మండల కార్యదర్శి కోల వీరాంజ నేయులు, దేవతోటి నాగేశ్వరరావు, పున్నారావు, సురాడ శాంతి, రూతమ్మ, కుప్పాల ఆదిలక్ష్మి, పొదిలి రమణ, అన్నం వెంకాయమ్మ, ఇందిరా రాణీ ఉషా షుమారు మూడు వందలకుపైగా మహిళలు ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ ర్యాలీలో పాల్గొన్నారు.

- గత 23ఏళ్లుగా ఇంటి నివేశన స్థలం కోసం ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇస్తూనే ఉన్న కానీ నేటివరకు ఏ ప్రభుత్వం స్థలం కేటాయించలేదని గాత్రం రేవతి అన్నారు. సొంత ఇంటి కల కలగానే ఉంది, భర్త లేదు పిల్లలను చదివించుకుంటూ అద్దె చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వమైనా తక్షణమే తమకు స్థలం కేటాయించాలని కోరుతున్నామన్నారు.

- గత ప్రభుత్వ హయంలో ఇంటి స్థలం కోసం అప్లై చేశాము రాలేదు ఆర్థికంగా ఉన్నవారికి స్థలాలు ఇస్తున్నారని పంచాల శ్యామల అన్నారు. నిజమైన పేదలమైన మాకు స్థలాలు రావడంలేదు సిఫార్సు లేకుండా ఈ ప్రభుత్వమైనా అర్హత కలిగిన మాలాంటి పేదలకు స్థలం కేటాయించాలని కోరుతున్నామన్నారు.

- గత 35ఏళ్లుగా ఇంటి స్థలం కేటాయించాలని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నప్పటికీ నేటికీ స్థలం కేటాయించలేదని పొదిలి రమణ అన్నారు. భర్త చనిపోతే చెట్టుకింద భౌతిక కాయాన్ని పెట్టుకున్నాను అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్థలం కేటాయించి న్యాయం చెయ్యాలని కోరుతున్నామన్నారు.

నేడు జిల్లా నెట్‌బాల్ జూనియర్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-దొనకొండ:

ఉమ్మడి ప్రకాశం జిల్లా నెట్‌బాల్ జూనియర్ జట్టు (బాల, బాలికలు) ఎంపిక మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు యం.క్రిష్ణారెడ్డి, కార్యదర్శి ఐపీ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే బాల బాలికలు 19 ఏళ్ళలోపు వయసు కలిగి ఉండి ఆధార్ కార్డు జెరాక్స్ మరియు స్టడీ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని తెలిపారు. ప్రతిభ చూపిన వారిని జట్టులోకి తీసుకుంటామని, ఎంపికైన జట్టు ఈ నెల 16 నుండి ఈస్ట్ గోదావరి జిల్లా రావులపాలెంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు.



నిర్మూలనకు కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహించరాదని కలెక్టర్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరీ నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీ దేవి, డి. ఎం. హెచ్. ఓ. వెంకటేశ్వర్లు, డి.ఈ. ఓ. కిరణ్ కుమార్, డి. ఎస్. ఓ. పద్మశ్రీ, డి.సి.పి.ఓ. దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రియాంక , శ్యామ్, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ కుమార్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

విశాలాంధ్ర - కనిగిరి: సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి పి రామారావు. అర్హులైన పేదలందరికీ గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి నివేశ స్థలము ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు కేటాయించాలని, ప్రభుత్వ బంజర భూములను పేదలకు పంచాలని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా కనిగిరి మండలం యేరువారిపల్లి సచివాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది. జిపి రామారావు మాట్లాడుతూ ఏరువారిపల్లి గ్రామపంచాయతీలో అనేకమంది పేదలకు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని గత మూడు దశాబ్దాల నుండి రెవెన్యూలో ప్రభుత్వ భూములను ఏ ఒక్కరికి ఒక్క సెంటు ఇవ్వలేదని వారన్నారు. రెవెన్యూలో దాదాపు 200 ఎకరాలు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనదని ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారానికి రాకముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వ నిర్మాణాలు మొదలుపెట్టాలని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వ్యక్తిగత అర్జీలను అందజేసేందుకు గుజ్జుల ఎలమందరెడ్డి భవన్ దగ్గర నుండి ప్రదర్శన చేపట్టి పంచాయతీ కార్యదర్శికి, వీఆర్వోలకు వ్యక్తిగత అర్జీలను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నమ్మ, ప్రభాకర్, శాఖ కార్యదర్శి షేక్ ఖాసిం వలి, షరీఫ్, మాజీ శాఖ కార్యదర్శి జడ బాలకోటయ్య, మౌలాలి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి తిరుపాలు తొమ్మిదవ వార్డు నెంబరు రాపూరి అంకమ్మ, నాయబ్ రసూల్, షరీఫ్ పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్ కింద ఇంటింటి కొళాయిలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరు పతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని వేముల పాడు పంచాయతీ నందు ముక్కువారిపల్లి గ్రామంలో జల జీవన్ మిషన్ అభివృద్ధి పనులు భాగంగా ఇంటింటికి కొళాయి కార్యక్రమం పనులను వేములపాడు సర్పంచ్ మల్లెల తిరుపతయ్య చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ తిరుపతయ్య మాట్లాడుతూ వేములపాడు పంచాయతీలో ఇంకా మరెన్నో పనులను ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మరియు మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో చేపడతామని వారు తెలియజేశారు. టీడీపీ నాయకులు ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గాయం కాసులు, కొడిదల వెంకటేశ్వర్లు, గుంటక చెన్నయ్య, పేరూరి కాశయ్య,చెక్కా హనుమంతురావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో చదువుతున్న విద్యార్థులకు పోలీస్ శాఖ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ హాజరై విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు, డ్రగ్స్, సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్ తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ దుశ్శాలువాతో పిచ్చయ్యను సన్మానించి అభినందించారు. ఈ ప్రాంత వాసికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు.

జై భీమ్ పీపుల్స్ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - సింగరాయకొండ : జై భీమ్ పీపుల్ జేఏసీ జాతీయ కమిటీ క్యాలెండర్ను కమిటీ జాతీయ అధ్యక్షులు అంబటి. కొండలరావు ఆధ్వర్యంలో సింగరాయకొండ మండలం పరిధిలోని జై భీమ్ ఆఫీస్ నందు సోమవారం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశానికి జై భీమ్ పీపుల్స్ జేఏసీ జిల్లా యువ నాయకుడు అంబటి. అంబేద్కర్ తేజ అధ్యక్షతన మొదటిగా బౌద్ధ ప్రచారకుడు పుల్లయ్య బోధి హాజరై బౌద్ధుని సందేశాన్ని వివరించారు. అనంతరం సీనియర్ బహుజన్ నాయకుడు జై భీమ్ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ బహుజన జాతి స్వాతంత్రం కోసం పోరాడిన అనేకమంది నాయకుల త్యాగాలను వివరించి, జై భీమ్ పీపుల్స్ జేఏసీ కార్యకర్తలైన మీరందరూ కూడా ఆ నాయకులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో భవిష్యత్తు కార్యచరణను విజయవంతం చేసేందుకు అనుగుణంగా ప్రణాళికలతో కూసిన కమిటీని రూపొందించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జై భీమ్ పీపుల్స్ జేఏసీ జిల్లా ముస్లిం అధ్యక్షులు షేక్ ఫజుల్ అహ్మద్, జగన్ పీపుల్స్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సంఖ్య కొండలరావు, జై బిజెపి కొడవలి మణి, జై భీమ్ పీపుల్స్ జేఏసీ సింగరాయకొండ మండలం వర్కింగ్ అధ్యక్షులు చొప్పర నాగరాజు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ సింగరాయకొండ మండల అధ్యక్షులు చందూరు సుబ్బారావు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ కొండెపి నియోజకవర్గం అధ్యక్షులు బలికిరి.సుబ్బారావు, జై భీమ్ పీపుల్స్ జేఏసీ కొండెపి మండల అధ్యక్షులు కే.పవన్ కళ్యాణ్, జై భీమ్ పీపుల్స్ జేఏసీ కలికివాయి అధ్యక్షులు కుంచాల రమేష్, ఎల్ఐసి సుబ్బారావు, అశోక్ (లాయర్), ఎస్ శ్రీనివాసరావు (భీమవరం), షేక్ ఫీరోస్, షేక్ వల్లి, షేక్ రహీం, షేక్ రసూల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండలంలోని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లోని, అంగనవాడి, ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలోని 7117 మంది విద్యార్థులకు సోమవారం నులిపురుగుల నివారణ మాత్రలు మింగించినట్లు వైద్యాధికారులు డాక్టర్ ఎస్సీ బాలయ్య డాక్టర్ పృథ్వి రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 7 417 మంది విద్యార్థులకు మాత్రలు మింగించాల్సి ఉండగా 7 117 మంది విద్యార్థుల చేత మాత్రలు మింగించడం జరిగిందన్నారు. కొనకనమిట్ల ఏపి ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో డి ఈశ్వరమ్మ వైద్యాధికారి ఎస్సీ బాలయ్యలు విద్యార్థులకు మాత్రలు మింగించారు గొట్లగట్టు ఉన్నత పాఠశాల కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో వైద్యాధికారి పృథ్వీరాజ్ మింగించారు. వారు మాట్లాడుతూ మిగిలిన వారికి మంగళ బుధవారాల్లో ఆరోగ్య ఆశ కార్యకర్తలుమాత్రలు మింగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఏ ఏ,పాఠశాలలో హెచ్ఎం కాశిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు ఎం శ్రీనివాస రావు ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్ కే జి మస్తాన్, రహీం ఏఎన్ఎం భాగ్యలక్ష్మిలు హెచ్సిఒలు హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: మండల పరిధిలోనే మహమ్మదా పురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు హనుమంతునిపాడు మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు చెక్కా హనుమంతరావు ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఉపాధ్యాయులు చెక్కా హనుమంతరావుని ఇలాంటి సహాయ సహకారాలు మరెన్నో నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించడం జరిగింది. పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయురాలు నాగమణి,మరియు వేములపాడు గ్రామ సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, గుంటకల చెన్నయ్య, కొడిదల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పరీక్ష పే చర్చ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం :

మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి "పరీక్షా పే చర్చా "కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా తిలకించారనీ, మంచి విషయాలు నమోదు చేసుకున్నారనీ ఎంఇఓ ఆంజనేయులు తెలిపారు. జిహెచ్ఎస్, ఎపిటి డబ్ల్యు ఆర్ యస్ అండ్ నలంద పాఠశాలలలో కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరీక్షలంటే భయపడకుండా ఉండాలనీ, చక్కని ప్రణాళిక అవసరమనీ తెలిపారు. ఇప్పటి వరకు రాసిన పరీక్షలు మననం చేసుకోవడం మంచిదని అన్నారు. పరీక్షలకోసం నిద్రలు మానుకుని చదువాల్సిన పనిలేదనీ, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తే మంచి విజయాలు సాధించవచ్చనీ క్రమశిక్షణతో అవగాహనతో చదవాలనీ పిలుపునిచ్చారు. పదోతరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు ఈ రోజు నుండి ప్రశాంతవాతావరణంలో ప్రారంభమైనట్లు తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చేతుల పరిశుభ్రత జాగ్రత్త గురించి వీడియో ప్రదర్శనా కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అన్ని పాఠశాలల్లో నులి పురుగుల మాత్రల పంపిణీ, తగు జాగ్రత్తలు చక్కగా నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి, పద్మజ, సురేష్, ఏఎస్ఎమ్‌లు పాల్గొన్నారు.

బారాయిమామ్ మృతి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ జిలాని తండ్రి బారాయిమామ్ అకాలమరణం బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. బారాయి మామ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి బాబురావు వారి కుమారుడు జిలానితో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. టీడీపీలో తన వెన్నంటే ఉండి పార్టీ బలోపేతానికి పాటుపడ్డారని కొనియాడారు. బారాయిమామ్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

పశువుల దాన సీజ్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు అక్రమంగా నిలువ ఉంచిన 900 బస్తాల(50) కేజీల పశువుల దానాను పశు వైద్య శాఖ అధికారులు, ఇంటిలిజెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, సమన్వయంతో దాడి చేసి సీజ్ చేశారు. వేంపాడు గ్రామంలో వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్లులో అనుమతులు లేకుండా కల్తీ పశువుల దాన(తౌడు) తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో సోమవారం అధికారులు దాడులు నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ వారు పశువుల దానాను శాంపిల్ సేకరించి (విబిఆర్ఐ) విజయవాడ ల్యాబ్ కి పంపించడం జరిగిందన్నారు. తూనికల కొలతల డిపార్ట్మెంట్ వారు ఎలక్ట్రానిక్ కాటాకు స్టాంపింగ్ లేనందున మిషన్ ను సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ వారు, లేబర్ కు సంబంధించి కనీస వేతనం ఇవ్వడం లేదని మరియు సంస్థలకు సంబంధించిన రికార్డులు ఏమీ లేకపోవడం గుర్తించారు. ఈ దాడులలో దర్శి పశు వైద్య శాఖ ఏడి ఏ పురుషోత్తమ రాజు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఎన్ రాఘవరావు, డిసీటిఓ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బి రామారావు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై జి నాగేశ్వరరావు, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ మొహిసిన్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ టి మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు: శాసనసభ్యులు నివాసం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు సోమవారం అందించజేశారు. దామచర్ల మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రులలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు లబ్ధిదారులకు కొంత మేర ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతోందని, ఈ రోజు నియోజక వర్గంలో 13 మందికి 17 లక్షల 56 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

విశాలాంధ్ర- చీమకుర్తి : చీమకుర్తి మండలం లో 17 సచివాలయాల్లో ఆరోగ్య శాఖ వారు ఎం.ఎల్.హెచ్.పి., ఏ.ఎన్.ఎం.,ఆశ వర్కర్లు, అంగన్వాడి పాఠశాల సిబ్బంది, వైద్యశాఖ అధికారి హెల్త్ సూపర్వైజర్ల పర్యవేక్షణలో నులిపురుగుల నిర్మూలనకు టాబ్లెట్స్‌ను పాఠశాల పిల్లలు అందించారు. ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను మధ్యాహ్నం భోజనం తర్వాత అందించారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రమే టాబ్లెట్లు వేయాలన్నారు.

ఇంటి స్థలాలు, గృహాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం, గృహం మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్కెవై పెదమస్తాన్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు సోమవారం సీఎస్‌పురం మండల సీపీఐ సమితి ఆధ్వర్యంలో సీఎస్‌పురం మండలంలోని ప్రభుత్వ స్థలాల్లో నివసించే వారికి పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇంటి స్థలాలు లేని వారికి స్థలాలు ఇవ్వాలని, అదే విధంగా ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ మండల శాఖ స్థానిక సీఎస్‌పురం మండల డిప్యూటీ తహశీల్దారు వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి ఎస్కెవై పెద మస్తాన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నివేశన స్థలాల పట్టాలు ఇస్తామని చెప్పడం జరిగిందని, అప్పుడు ఎన్నికల కోడ్ రావడంతో ఇంటి స్థలాలు ఇవ్వలేదని, కావున ఇప్పుడు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాయింట్ కార్యదర్శి గువ్వల నరసింహులు, డి వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్, నారాయణ, ఎన్ రాజయ్య, బి వెంకటేశ్వర్లు, రవ్వేలమ్మ, మాధవ్, కె రమేష్, అంజయ్య పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే 'ఉగ్ర' పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరి వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ గణపతి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గ్రామంలో నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథ స్వామి దేవస్థానం ముఖ ద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయకుని ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొని వేదమంత్రాల నడుమ ఆయన ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్యాల రమణారెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యాల వెంకటసుబ్బారెడ్డి సర్పంచ్ ముత్యాల భారతీ నారాయణరెడ్డి గంగిరెడ్డి రామచంద్రారెడ్డి గంటా శ్రీరాములు రెడ్డి పాలు గుళ్ళ మోహన్ రెడ్డి సమ్మన రమణయ్య జి మోహన్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు నాగిశెట్టి చినమాల కొండయ్య బోయెల్ల నారాయణరెడ్డి చెరుకుపల్లి వెంకట్ రెడ్డి మన్నేపల్లి శ్రీనివాసులు కోయిలంపాడు నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి అయ్యలూరి వారి పల్లి గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోని పశ్చిమ ప్రకాశంలో గల 23 మండలాల సిపిఎం నాయకులు, కార్యకర్తల సమావేశం సోమవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య అధ్యక్షతన జరిగింది. కనిగిరి, దర్శి, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం తీవ్ర వెనుకబాటుకు గురైన విషయం అందరికీ తెలిసిన విషయం అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీల బాధలు వర్ణనాతీతం అని, ఫ్లోరిన్ నీటి వినియోగం వల్ల రోజు రోజుకు కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి ఉన్న ఏకైక మార్గం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి నీరు విడుదల చేయడమే అని అన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించిన పాలకులకు వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గురించి అవగాహన ఉన్నా కూడా చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు సామెత గా పాలకుల వ్యవహార శైలి ఉంది అన్నారు. రాష్ట్రంలోనే అత్యంత తక్కువ ఖర్చుతో గరిష్ఠ ప్రయోజనాలు చేకూర్చే ఏకైక ప్రాజెక్టు వెలిగొండ ప్రాజెక్టు అని అన్నారు. కేవలం రూ.2,000 కోట్లు బడ్జెట్లో కేటాయించినట్లయితే ప్రాజెక్టు ద్వారా నీటి విడుదలకు అవకాశం ఉందన్నారు. మొదటి సొరంగం పనులు 100 శాతం పూర్తి అయ్యాయని, నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించి, ఫీడర్ కెనాల్ మరమ్మత్తులు చేసినట్లయితే ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ పాల్గొన్నారు.

ఒక్కసీటు గెలవకుండా బీజేపీపై కాంగ్రెస్ విమర్శలా?

బీజేపీ నేత అప్పిశెట్టి ఉదయ శంకర్

విశాలాంధ్ర-గిద్దలూరు : టీ అమ్మిన చాయ్ అమ్మిన ప్రపంచాన్ని శాసించే స్థాయి ప్రధాని నరేంద్ర మోడీది అని ఏళ్ల తరబడి దేశాన్ని పాలించిన దేశ రాజధాని ఢిల్లీలో ఒక్క అసెంబ్లీ సీట్ కూడా గెలవలేని చరిత్ర మీది, మీరా నరేంద్ర మోడీని విమర్శించేది అని భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొందరు ప్రధాని మోడీని రాజకీయ దురుద్దేశంతో విమర్శించారని ఇలాంటి శవ రాజకీయాలు నీచ రాజకీయాలు కాంగ్రెస్కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. మీ కింద ఉండే నలుపు మీరు చూసుకోకుండా ఎదుటి వారి కింద ఉండే దానిని చూడటం సిగ్గుచేటు అని అన్నారు. దేశంలో ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ ఉనికి లేదని ప్రతి రాష్ట్రంలో కోల్పోతుందని కాంగ్రెస్ ఈ దుస్థితికి రావడానికి కారణం ఆ పార్టీ దేశానికి ప్రజలకు చేసిన వంచనేనని అన్నారు. ప్రధాని మోడీ తన మార్కు రాజకీయంతో దేశాన్ని తిరుగులేని శక్తిగా ప్రపంచ దేశాల్లో నిలిపారని దేశాభివృద్ధిలో ఎనలేని కృషి చేస్తున్నారని రాష్ట్రాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన సేవలను పాలనను గుర్తించిన దేశ ప్రజలు ఆయన దేశానికి సరైన ప్రధాని అని గుర్తించి బిజెపి పార్టీని గెలిపిస్తున్నారని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ ఏమీ అర్థం కాక నీతిమాలిన రాజకీయాలు చేస్తూ ఆడ లేక మద్దెల ఓడు అన్నట్లు ప్రధానిని మరియు బిజెపిని విమర్శిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ చేస్తున్న మంచిని గుర్తించాలని అదేవిధంగా ప్రజలకు మీరేం చేస్తారో చెప్పి ప్రజల మెప్పు పొందాలని అన్నారు. చౌకబారు రాజకీయాలు సిగ్గుమాలిన రాజకీయాలు చేసి ఇప్పటికే ప్రజల్లో పట్టు కోల్పోయారని మీ పద్ధతులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఉనికే కనుమరుగవుతుందని అన్నారు. బిజెపి పార్టీని పార్టీ నాయకులను విమర్శించే స్థాయి మీది కాదని మీ స్థాయి దిగజారిపోయింది అనే విషయాన్ని గుర్తించాలన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పురోగతి ఉండాలి

కలెక్టరు ఏ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ఉపాధి హామీ పనులలో ప్రతివారం స్పష్టమైన పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టరు ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. పనిదినాల కల్పనలో లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేసారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఉపాది కూలీల మొబిలైజేషన్, సగటు వేతనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వేలో రోజు వారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టరు స్పష్టం చేసారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందించే సేవలలో నిర్లక్ష్యాన్ని సహించబోమని చెప్పారు. మాపింగ్‌లో లేని రేషన్ కార్డుదారులను గుర్తించడంతో పాటు భూముల రికార్డుల పరంగానూ పరిశీలించి మిస్సింగ్ సిటిజన్స్ ను మాపింగ్ చేయాలని చెప్పారు. హౌస్ హోల్డ్ జియో టాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఎన్‌పీసీఐఎల్ సర్వే త్వరగా చేయాలన్నారు. ఆరేళ్ళ లోపు చిన్నారులకు ఆధార్ కార్డు మంజూరుపై దృష్టి సారించాలని, ఆధార్ కార్డు జారీ చేయడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టరు దిశా నిర్దేశం చేసారు. సచివాలయ ఉద్యోగులు ఉదయం, సాయంత్రం కచ్చితంగా బయో మెట్రిక్ హాజరు వేయాలని స్పష్టం చేసారు. అసంఘటితరంగ కార్మికులకు ఈ శ్రమ్ కార్డుల నమోదు ప్రక్రియను సచివాలయ ఉద్యోగులు వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ బి చిన ఓబులేసు, జడ్‌పి సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ జోసెఫ్, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీపీఓ వెంకట నాయుడు, బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, సర్వే శాఖ ఏడీ గౌస్ బాష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

10 కింటాళ్లు ఎండుమిర్చి చోరీ

విశాలాంధ్ర – అద్దంకి : మండలంలోని రాళ్లపాడు గ్రామంలో ఎండు మిర్చి చోరీకి గురైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది.సిఐ సుబ్బరాజు తెలిపిన వివరాల మేరకు రాళ్లపాడు గ్రామానికి చెందిన వద్దినీడి శ్రీనివాసరావు తను కౌలుకు తీసుకున్న పొలంలో 10 కింటాళ్లు ఎండుమిర్చి కోయించి ఇంటి బయట ఖాళీ ప్రదేశంలో ఆరబెట్టగా ఉదయం చూసేసరికి మిర్చి కనిపించకపోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించాడు. చోరీకి గురైన మిర్చి విలువ రూ. 1,50,000 ఉంటుందని బాధిత రైతు తెలిపారు.బాధిత రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరాజు తెలిపారు.

నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర – అద్దంకి : నులిపురుగులతో పిల్లలలో ఎదుగుదల మందగిస్తుందని వైద్యాధికారి డాక్టర్ గొట్టిపాటి జయసింహ అన్నారు. పట్టణంలోని గాజుల పాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు,అంగన్‌వాడీ పిల్లలకు 7053 మందికి నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేసారు. హెల్త్ సూపర్‌వైజర్లు,వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ రక్షణ కోసం ధర్మనిధి సేకరణ

విశాలాంధ్ర – రేపల్లె : సమరసత సేవా ఫౌండేషన్ పేరవలిపాలెం, చినపులివర్రు గ్రామాల్లో ధర్మనిధి సేకరణ కార్యక్రమం మహిళా కన్వీనర్‌లు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం హిందువులందరూ ధర్మ నిధిని సమర్పించాలని,హిందూ ధర్మ గొప్పతనాన్ని తెలియజేస్తూ హిందువులు అన్య మతాలు స్వీకరించవద్దని,హిందూ ధర్మ రక్షణ కోసం సమరసత సేవా ఫౌండేషన్ కృషి చేస్తున్నదని,స్వచ్ఛందంగా ధర్మనిధి సేకరణకు సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్లు మండల రాజకుమారి,నవరాల మాధవి,కూచిభట్ల లక్ష్మీగాయత్రి, మల్లేశ్వరి, చవ్వాకుల శాంతి కుమారి,గోగిశెట్టి సతీష్ నాయుడు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించడంపై విద్యార్థులకు మోదీ చిట్కాలు

విశాలాంధ్ర – చీరాల : ఒక నాయకుడు తాను బోధించిన దానిని ఆచరించి,ప్రజల సమస్యలను అర్థం చేసుకున్నప్పుడే నాయకుడు అవుతాడని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.ఎన్ఆర్ పీఎం హైస్కూల్‌లో విద్యార్థులు సోమవారం పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని ప్యానల్స్ ద్వారా వీక్షించారు.పరీక్షా పే చర్చ కార్యక్రమంలో విద్యార్థులు గురించి మోదీ మాట్లాడుతూ మిమ్మల్ని మీరు ఎలా సవాల్ చేసుకోవాలో తెలుసుకోవడానికి మీరు మీ మనస్సుపై ఫోకస్ చేయాలన్నారు. దురదృష్టవశాత్తూ 10, 12వ తరగతిలో తగినన్ని మార్కులు రాకపోతే జీవితం నాశనమవుతుందని అంటున్నారని అందుకే ఇంట్లో ఉద్రిక్త వాతావరణం కనిపిస్తోందన్నారు. మిమ్మల్ని మీరు సవాల్ చేస్తూనే ఉండాలని ఈ టెన్షన్‌ని మనసులోకి తీసుకోకుండా ఎప్పుడు,ఎంత చదవాలో నిర్ణయించుకోవాలన్నారు. ఇలా చేస్తే ఈ టెన్షన్ నుంచి బయటపడొచ్చని మోదీ తెలిపారు.విద్యార్థులు పాజిటివ్‌గా ఆలోచిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర – యద్దనపూడి : ప్రభుత్వ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఈఓ సిహెచ్ గోపి అన్నారు.స్థానిక మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ కే.రవికుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ పలువురు మాట్లాడుతూ ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు 60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలను ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా మార్చి, తరగతికి ఒక టీచర్‌ను కేటాయించి పేదలకు నాణ్యమైన విద్యను అందించటానికి,ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఏ పాఠశాలను మూసివేయరన్నారు.గతంలో ఐదుగురు టీచర్లతో ఆదర్శ పాఠశాలల పనితీరు బాగున్నదన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో పాఠశాలల్లో ప్రవేశాలు పడిపోయి,అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారినవని,మరలా ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించాలన్నారు.సానుకూల దృక్పథంతో పాఠశాలల విలీనానికి సహకరించాలన్నారు.నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,కోయ సతీష్,కొరిటాల వంశీకృష్ణ,వజ్జా సుబ్బ రామయ్య,సింగ్ చందర్ శేఖర్, సాదినేని రంగారావు,సుధీర్,సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్ పాల్గొన్నారు.

న్యాయవాది ప్రభాకర్‌రావు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర – రేపల్లె : ప్రముఖ సోషల్ వర్కర్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె కోశాధికారి,రెడ్ క్రాస్ బాపట్ల జిల్లా ఈసీ మెంబర్ స్వతహాగా అడ్వకేట్ అయిన అడుసుమల్లి ప్రభాకర్‌రావు సోమవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తీవ్రమైన గుండెపోటుతో ఇంటి వద్ద మృతి చెందారు. ఆయన ఆకస్మిక మృతికి ఇండియన్ రెడ్ క్రాస్ రేపల్లె బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య,సహాయ కార్యదర్శి సయ్యద్ కరీముల్లా,రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు,ఉద్యోగులు, సిఫార్ స్వచ్ఛందసంస్థ డైరెక్టర్ రవి ప్రదీప్,సభ్యులు, రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవి గోపాల రావు,కార్యదర్శి జీవీ గిరిధర్ సంతాపం తెలిపారు.రేపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాగోలు బాబురావు, ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావులు,ప్రభాకర్‌రావు అకాల మృతికి ప్రగాఢ సానుభూతి,సంతాపాన్ని తెలిపారు.

రైతు విశిష్ట సంఖ్య నమోదు



విశాలాంధ్ర – చెరుకుపల్లి : వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ (డిజిటలైజేషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్‌బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కావూరు రైతు సేవ కేంద్రంలో విశిష్ట గుర్తింపు సేవలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి రైతు కూడా (సొంత భూమి కలవారు) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాల రాయితీలు పొందాలంటే విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.తద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పిఎం కిసాన్, అన్నదాత,సుఖీభవ వంటి పథకాల రాయితీలు పెట్టుబడి,ఎరువుల రాయితీలు పంటల భీమా పంటలకు కనీసం మద్దతు ధర పంటల రుణాలు వివిధ రకాల వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సేవలకు మొదలగు వాటికి ఉపయోగపడుతుందన్నారు.దీని నమోదు కోసం రైతులు పట్టాదారు పాసుపుస్తకం లేదా వన్ బి ఆధార్ కార్డు జిరాక్స్ ఆధార్ నెంబర్‌కు లింకు కాబడిన ఫోను తీసుకొని గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులచే నమోదు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దాసరి మాధవి,మిద్దె తిరుపతమ్మ,గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

చిత్రకారుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



విశాలాంధ్ర – చీరాల : ఉమ్మడి ప్రకాశం జిల్లా చిత్రకారుల సంఘం ఎన్నికలు ఆదివారం చీరాలలోని తేజస్వి ఆర్ట్స్ పద్మారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ ఎన్నికల్లో మణి యాడ్స్ అధినేత శ్రీనివాసరావును ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకుని కమిటీ సభ్యులుగా ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షులు బిత్యాగరాజు,లాం వర్దనరావు,వినుకొండ అధ్యక్షులు జస్టిన్ ప్రకాశం,బాపట్ల జిల్లాలలోని చిత్రకారులు పాల్గొన్నారు.

త్రిపురాంతక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర – యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో త్రిపుర సుందరి, త్రిపురాంతక స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామానికి చెందిన రాటకొండ వరదబాబు,రెండు లక్షల రూపాయల నిధులతో ఆలయం,గర్భగుడిలో గ్రానైట్ రాయి,రంగులు,విద్యుత్ బల్బులను,ఏర్పాటు చేసి ఆలయం మరమ్మతులు చేయించినందున,ప్రత్యేక పూజలు, అభిషేకా లు,హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.కార్యక్రమంలో వరదబాబు,వంకాయలపాటి సుబ్బారావు, ఈరపనేని వాసు,రాటకొండ బుల్లోడు,దరువురి వీరయ్య చౌదరి,బత్తుల రాము తదితరులు పరివేక్షణ నిర్వహించారు.

పదాధికారుల కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర పామూరు రూరల్ : స్థానిక బీజేపీ కార్యాలయంలో సోమవారం మండల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన జరిగింది. సమావేశమునకు ముఖ్య అతిథిగా కనిగిరి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన పదాధికారుల కార్యవర్గము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు వెంకట సుబ్బారావు, జాజం చిన్న సుబ్బయ్య, పెరమణ విజయ కుమారచారి, బొప్పూరి రాజేష్ ఆర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

వృద్ధురాలు హత్య కేసులో బాల నేరస్తుడు అరెస్ట్

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని మూడో వార్డులో జరిగిన పసుపులేటి సరస్వతి హత్య కేసులోని ప్రధాన నిందితుడు సరస్వతి మనవడు బాల నేరస్తుడును అరెస్ట్ చేసినట్లు రేపల్లె పట్టణ సిఐ ఏ.మల్లికార్జునరావు తెలిపారు.చెడు వ్యసనాలకు బానిసై తొమ్మిదో తేదీ రాత్రి 10 గంటల సమయంలో బాల నేరస్థుడు మద్యం బాగా తాగి మృతురాలి ఇంటికి వెళ్లి ఆమెతో ఘర్షణ పడి అక్కడే ఉన్న కూరగాయలు కోసే చాకుతో ఆమె గొంతు కోసి ఇంటిలో ఉన్న డబ్బులు తీసుకుని బాలుడు పరారు అయినట్లు సిఐ తెలిపారు.కేసును 24 గంటల్లో చేదించడమే కాకుండా నేరస్థుడు వద్ద నుండి డబ్బులు, చాకు స్వాధీన పరుచుకుని ప్రతిభ కనబరిచిన సీఐ మల్లికార్జునరావును,ఎస్సై రాజశేఖర్,హెడ్ కానిస్టేబుల్ సోమశేఖర్, పోతురాజు కానిస్టేబుల్, పూర్ణచంద్రరావు,బుజ్జి రాజులను జిల్లా ఎస్పీ తుషార్ డుడీ అభినందించారు.

నులిపురుగుల నివారణకే ఆల్బెండజోల్

విశాలాంధ్ర - పర్చూరు : చిన్నారులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వాడాలని సిడిపిఓ జి.సుభద్ర తెలిపారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రాలలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు సోమవారం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ మాత్రల వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుందని,ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను మింగించాలని సూచించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ పి.దీపాదేవి,అంగన్వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేతులు శుభ్రం చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి ఒక్కరూ ఆహారం తీసుకునే ముందు కనీసం రెండు నిమిషాలు చేతులను శుభ్రపరుచుకోవాలని జిల్లా మలేరియా అధికారి ఎం.గోపీనాథ్ అన్నారు.మండల కేంద్రంలోని భార్గవి హై స్కూల్లో సోమవారం జరిగిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు నులుపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల డైరెక్టర్ పివి సురేష్ అధ్యక్షత వహించారు.సమావేశంలో గోపీనాథ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది కనీసం రెండుసార్లు డి వార్మింగ్ మాత్రలను వేసుకొనడం వలన రక్తహీ నాతను నివారించవచ్చున్నారు.జిల్లా ఇమినైజేషన్ అధికారి మనోజ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రతి విద్యార్థివ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకునే విధంగా ఆహారాన్ని తీసుకోవాలన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమతో పాటుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.అనంతరం పాఠశాలలోని సుమారు 500 మంది విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి,సిహెచ్ఓ నాగేశ్వరరావు, మేరీ,ప్రభావతి,ఇస్సాక్, వైద్య సిబ్బంది లావణ్య,శాంతి ప్రియ,వెంకటేశ్వరమ్మ,పాఠశాల సిబ్బంది సునీత,వనజ,దివ్య చక్రవర్తి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మస్తాన్‌కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. సోమవారం సెల్ పాయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మస్తాన్ ను పరామర్శించి ఆర్థిక సాయంను అందజేశారు. కార్యక్రమంలో సెల్ పాయింట్ యూనియన్ అధ్యక్షుడు వరప్రసాద్, యూనియన్ కార్యదర్శి వెంకట మహేష్,యూనియన్ సభ్యులు పరామర్శించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-పామూరు : విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న సెయింట్ మార్ప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కు అభినందనీయమని బాస్కెట్బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఐటి సుబ్బారావు అన్నారు. స్థానిక సెయింట్ మార్ప్ పాఠశాల ఆట స్థలం నందు బాస్కెట్బాల్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల కు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందు తుందన్నారు. బాల బాలికలను కేవలం తరగతి గదులకే పరిమితమే చేయకుండా ఆటపాటలలో ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ ఏం జయకుమార్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఒంగోలు, కందుకూరు టీముల మధ్య హోరా హోరీగా బాస్కెట్ బాల్ మ్యాచ్ జరిగింది. చివరగా కందుకూరు టీమ్ విజయం సాధించారు. కరస్పాండెంట్ ఎం జయకుమార్ మాట్లాడుతూ కనిగిరి పరిధిలో ఎక్కడ లేని బాస్కెట్ బాల్ కోర్టు మన పామూరు లో ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కచదువు విషయంలోనే కాక క్రీడారంగంలో కూడా ప్రావీణ్యం సాధించడానికి సెయింట్ మార్ప్ కంకణం కట్టుకు న్నదని అందులో భాగంగానే కోర్టును ప్రారంభిస్తున్నామన్నారు. మన ప్రాంతం నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయడమే సెయింట్ మార్ప్ లక్ష్యమని మా ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇందుకు ప్రోత్సహించిన శ్రేయోభిలాషులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, పుర ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. ఇండియన్ రైల్వే కోచ్ సిహెచ్ వెంకటప్రసాద్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ జిలాని,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నియోజకవర్గంలోని పిట్లవానిపాలెం,కర్లపాలెం మండలం లో భారీ ఎత్తున రేషన్ మాఫియా జరుగుతుందని ఇలాంటి కార్యకలాపాలకు పాల్ప దుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీంరావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య పేర్కొన్నారు. కర్లపాలెం మండల పరిధిలో బాపట్ల రూరల్ పోలీస్ వారు 60 బస్తాలు రేషన్ బియ్యాన్ని సోమవారం రాత్రి పట్టుకోవడం జరిగిందన్నారు. బాపట్ల నియోజక వర్గంలో పిట్లవానిపాలెం, కర్లపాలెం,బాపట్ల పరిధిలో ఒక సిండికేట్‌గా తయారయ్యి డీలర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నరన్నారు.ప్రజల దగ్గర రేషన్ బియ్యం కొని మాకు కేజీ రూ.15 రూపాయలు కే అమ్మకపోతే మీపై కేసులు రాపిస్తామని పిట్లవానిపాలెం మండలంలో కొంతమంది సిండికేట్‌గా అయ్యి బాపట్ల నియోజకవర్గం డీలర్లు మొత్తాన్ని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు.బాపట్ల నియోజకవర్గం డీలర్లు మొత్తం దాదాపుగా 183 మంది ఉంటే ప్రతినెల రూ.1000 రూపాయలు చొప్పున,ఇంకో ప్రతి మూడు నెలలకు ఒకసారి రూ.1300 చొప్పున వసూలు చేస్తున్నారని కొంతమంది డీలర్లు మా దృష్టికి తీసుకు వచ్చారని పర్రె కోటయ్య మీడియా సమావేశంలో తెలిపా రు.పంచదార, కందిపప్పు ఇవ్వకుండా బియ్యం మాత్రమే ఇస్తున్నారని కొంతమంది మహిళలు వాట్సప్ గ్రూపులో కూడా తెలిపారన్నారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి అభయ కళారాధనా సంస్కృతి సేవా సంస్థ వారు స్థానిక విద్యానికేతన్ హైస్కూల్లో ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్స్ రవీంద్రబాబు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు పాటలు పోటీలను కే.రఫీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పాటలు పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అభయ కళారాధన వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరావు బహుమతి ప్రధానోత్సవం చేశారు. పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : నులిపురుగుల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సోమవారం 4330 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి చిన్నారులకు ,పెద్దలకు వేసినట్లయితే నులిపురుగులు ఉత్పత్తి కాకుండా ఉంటాయని తెలిపారు. ఆరోగ్యం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ కోలాహలం అప్పలరాజు, ఎంపీహెచ్ అంజమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నగుడిపాడు పంచాయతీ నిధులపై విచారణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని చిన్న గుడిపాడు గ్రామ సర్పంచ్‌పై గ్రామస్తులు కలెక్టరుకు,జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు అందజేశారు. దీంతో పై అధికారులు స్పందించి సోమవారం పెద్దారవీడు ఈఓఆర్డీ. కే జి ఎస్ రాజు సోమవారం చిన్న గుడిపాడు గ్రామ సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా 2011 నుంచి 24 వరకు జరిగిన పనులపై ఎంబుక్ రికార్డు, పనులు, నిధుల మళ్లింపు తదితర అంశాలపై రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో విచారణ చేపడతామని తెలియజేశారు. 2011వ సంవత్సరం నుండి 2024 వరకు జరిగిన పనులపై, నిధులపై, విచారణ చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శులు, సునీత, శివ కోటేశ్వరరావు,పాల్గొన్నారు.

సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు

విశాలాంధ్ర - తాళ్లూరు: సమయ పాలన పాటించక పోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉప విద్యాశాఖాధికారి చంద్ర మౌలీశ్వర్ అన్నారు. తాళ్లూరులో కస్తూరిబా పాఠశాల, నాగంబొట్లపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలను డిప్యూటీ డీఈఓ చంద్ర మౌళీశ్వర పరిశీలించారు. కస్తూరిబా పాఠశాలలో సీఆర్టీ లు హాజ రు సక్రమంగా నమోదు కాక పోవటంపై డిప్యూటీ డీఈఓ వివరణ అడిగారు. సక్రమంగా ఫేసియల్ నమోదు కావటం లేదని చెప్పారు. రాగి జావలో పురుగులు, ఆహారంలో బల్లి పడిన విషయాన్ని విద్యార్థులు డిప్యూటీ డీఈఓ దృష్టికి తెచ్చారు. బాత్‌రూంలను పరిశీలించారు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని సూచించారు. మెను పరిశీలించి తగిన సూచనలు చేసారు. కస్తూరిబా లో ఆరోగ్య కార్యకర్త ఫిర్యాదు మేరకు, నాగంబొట్ల పాలెంలో కుకింగ్ ఏజెన్సీ మార్పు విషయంపై విచారణ నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంఈఓ - 1 జి సుబ్బయ్య, సుధాకర రావు, కస్తూరిబా ప్రిన్సిపాల్ సుజిత, నాగంబొట్ల పాలెం హెచ్ఎం అంజలి, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 232 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ చెప్పారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని చెప్పారు. ముఖ్యబిడి సమాధానాలతో అర్జీదారులకు ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి సమస్యను పరిష్కరించినట్లుగా రికార్డులలో చూపితే సహించ బోనన్నారు. క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారం కావాల్సిందేనని.. పరిష్కరించలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆమె స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్థసారధి, వరకుమార్, జాన్సన్, విజయ జ్యోతి, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులుగా గంగరాజు

విశాలాంధ్ర - నిజాంపట్నం : బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షులుగా పచ్చపట్ల గంగరాజు నియమితులయ్యారు.ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు,జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతికుమార్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు సోమవారం ప్రకటించారు. ఈయన ప్రమాణస్వీకారం ఈ నెల 13వ తేదీన నిజాంపట్నంలో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షులుగా నియమితులైన పచ్చపట్ల గంగరాజును జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

దేవాలయాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీలింగోద్భవస్వామి దేవస్థానము,శ్రీచెన్నకేశవ స్వామి దేవస్థానములలో వివిధ అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాలు భక్తుల సమక్షంలో చాలా వైభవో పేతంగా జరుపబడ్డాయి.ఈ కార్యక్రమాలలో లింగోద్భవస్వామి వారి దేవస్థానములో స్వామివారి వాహనశాల హోమశాల కార్యక్రమాలకు శ్రీ కొత్త శ్రీనివాసరావు దంపతులు ,విజయవాడ శ్రీసనక రఘువంశీ రేపల్లె వారు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీచెన్నకేశవ స్వామి వారి ఆలయంలో కూడా స్వామివారి వివాహనశాల యాగశాల నిర్మాణముల శంకుస్థాపనలు చుక్కపల్లి రఘునాథ బాబు దంపతులు తెనాలి వారు శంకుస్థాపన చేశారు.ఆలయ అర్చకులు దండిభోట్ల జానకిరామ్,వెంకటసుబ్బయ్య,శ్రీనివాస శాస్త్రి, నరసింహామూర్తి శర్మ,వేదాంతం కృష్ణమాచార్యులు, వరదాచార్యులు,వగైరాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారని ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాలలో కలశములతో జలములు సమర్పించారని వచ్చిన భక్తులకు పందుతాంబూలములు ప్రసాద వినియో గములు జరుపబడ్డాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి.నరసింహ మూర్తి సోమవారం తెలిపారు.

వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం

రాష్ట్ర సహాధ్యక్షునిగా 'తోటపల్లి'ఏకగ్రీవం

విశాలాంధ్ర-ఒంగోలు: రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షునిగా ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తున్న తోటపల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎంపికైయ్యారు. వ్యవసాయ శాఖలో కీలక ఉద్యోగులైన 1500 మంది కలిసి 1974 ఏర్పాటు చేసుకొని 50 సంవత్సరాల అనుభవం కలిగిన సంఘం వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం. అమరావతి ఉద్యోగులు ఉమ్మడి రాష్ట్రంలో 4వ రాష్ట్రసంఘం మహాసభలను ఏపిఎన్ఓజీవో రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర సంఘం మహాసభ అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారుల 'సంఘం, అమరావతికి సంబంధించి నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న తోటపల్లి శ్రీనివాసరావును రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘంనకు రాష్ట్ర సహాధ్యక్షునిగా అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులకున్న సమస్య లైన రైతు సేవా కేంద్రాల నుండి డిప్యూటేషన్ల రద్దు చేయించడం, ఉద్యోగుల హక్కుగా ఉన్న ఎస్పి స్కేల్లను సాధించడం, వ్యవసాయ విస్తరణ అధికారులకు విధు లు భాధ్యతల రూప కల్పన జరిపించడం, వ్యవసాయ విస్తరణ అధికారికి సర్వీసులో చేరి సర్వీసు కాలము మొత్తంలో ఒక్క పదోన్నతి కూడా లేకుండా ఉన్న ఈ వర్గానికి ఒక్క పదోన్నతి సాధించడం, పై చదువుల కొరకు ప్రతి సంవత్సరం 40 మందిని వ్యవసాయ విస్తరణ అధికారులను పంపించడం వంటి సమస్యలపైన అందరిని కలుపుకొని పోరాటం చేసి హక్కులను సాధించుకుంటామని తెలియజేశారు. తనపై ఉన్న నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్ను కున్న వ్యవసాయ విస్తరణ అధికారులకందరికీ తోటపల్లి శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యకునిగా రాజ మండ్రికి చెందిన డి.వి. మాధవరావును, రాష్ట్ర కార్యదర్శిగా కర్నూలుకు చెందినా బి.నాగేశ్వ రరెడ్డి, రాష్ట్ర కోశాధికారిగా గుంటూరుకు చెందినా ఎస్కె సుభానిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ పదవీ కాలం మూడు సంవత్సరాలు ఉంటుందని రాష్ట్ర కార్యవర్గం తెలిపింది.

నారాయణస్వామి ఆలయం హుండీ ఆదాయం రూ.2,22,713

విశాలాంధ్ర-సి ఎస్ పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రములు శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయము రెండు లక్షల ఇరవై రెండు వేల 713 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహ అధికారి శ్రీ గిరి రాజు నరసింహ బాబు తెలిపారు వీటిలో లడ్డు ప్రసాద్ ద్వారా 22 వేల 480 రూపాయలు టికెట్లు అమ్మకం ద్వారా 54,980 రూపాయలు అన్నదాన విరాళాలు ద్వారా 1 లక్ష 218 వేల 89 రూపాయలు పంచామృత అభిషేకముల ద్వారా 19 వేల 48 రూపాయలు మహా ప్రాకార నిర్మాణంకు 5116 రూపాయలు మొత్తం రెండు లక్షల ఇరవై రెండు వేల 713 రూపాయలు వచ్చినట్లు ఈవో తెలిపారు. వీటిలో అన్నదానం మీకు సిఎస్పురం మండలం చింతపూడి గ్రామానికి చెందిన ముప్పాళ్ల నరసింహారాజు భార్య జయసుధ 10116 రూపాయలు ఇచ్చినట్లు ఈవో తెలిపారు. నారాయణస్వామి దేవస్థానం శాశ్వతచైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

తడి,చెత్తను ఇంటి వద్దనే కంపోస్ట్‌గా మార్చాలి

- మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ప్రతి ఇంటి నుండి వచ్చే తడి చెత్తను ఇంటి వద్దనే హోమ్ కంపోస్ట్‌గా తయారు చేయాలని,ప్రతి గృహిణి హోమ్ కంపోస్ట్ తయారు చేసే విధంగా మహిళలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ కె.సాంబశివరావు తెలియజేశారు. శానిటేషన్ సెక్రటరీలకు,మెప్మా ఆర్పిలకు హోమ్ కంపోస్ట్ తయారు చేసే విధానంపై మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ ఇవ్వటం జరిగినది.హోమ్ కంపోస్ట్ తయారు చేయటం వలన డంపింగ్ యార్డ్‌కు వెళ్లే చెత్త ఉత్పత్తి తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు,మెప్మా అధికారులు పాల్గొన్నారు.

ఆటల పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ని సోమవారం మండల ఎంపీపీ గాయం సావిత్రి సందర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం తరపున వచ్చిన స్పోర్ట్స్ కిట్స్ సామాగ్రిని విద్యార్థులకు ఎంపీపీ గాయం సావిత్రి చేతుల మీదుగా కిట్స్ ను పంపిణీ చేయడం జరిగింది.అనంతరం హాస్టల్లో చదువుతున్న విద్యార్థులను వసతులు గురించి అడిగి తెలుసుకు న్నారు.అనంతరం హాస్టల్ వార్డెన్ శర్మ శాస్త్రి మరియు హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులు కలసి ఎంపీపీ సావిత్రిని ప్రభుత్వ హాస్టల్ నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు.వారు వెంటనే స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఎంపీపీ గాయం సావిత్రి తెలియజే శారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తా

జిల్లా కార్యదర్శి జానకీ రఘు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కార్యదర్శి కొల్లకుంట జానకి రఘు అన్నారు. జిల్లా కార్యదర్శి పదవి వచ్చిన సందర్భంగా జానకి రఘును వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో సోమవారం ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా జానకిరఘు మాట్లాడుతూ మండలంలో పార్టీ పటిష్టతకు తన శాయశక్తులా కృషిచేస్తానని అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. పార్టీలో వర్గాలు, విభేదాలకు తావు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరముందన్నారు. పార్టీ పటిష్టతకు తనకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మల్లపాలెం, నాయుడుపాలెం సర్పంచులు ఆవుల రమణా రెడ్డి, ఆవుల కోటిరెడ్డి, వైసీపీనాయకులు భూమిరెడ్డి.సుబ్బారెడ్డి,కుందూరు.ఉమామహేశ్వ రరెడ్డి, ఆవుల.రమణారెడ్డి, వేముల వెంకటే శ్వర్లు, లింగంగుంట్ల రాములు, గొడుగు ఆంజ నేయులు, దాసి హనుమంతరావు, కలివేలపల్లి నాగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా 15 సచివాలయాల్లో ఉన్న ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల టాబ్లెట్లు 4891 పిల్లలకు గాను సోమవారం 4827 మంది పిల్లలకు టాబ్లెట్ మింగించారని వైద్య అధికారి డాక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు. డాక్టర్ రవికిరణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుబ్బారావు, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు, సూపర్వైజర్లు శ్రీనివాస్, జ్యోతి, సుజాత, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి పాల్గొన్నారు.

ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నులిమేద్దామని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగార్జున అన్నారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని బొర్రావారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలను అయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు,ఆశాలు,అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 11 । ఫిబ్రవరి । 2025

భూముల రీసర్వేను పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జిల్లాలోని భూముల రీ సర్వేకు ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా వ్యాప్తంగా 25 గ్రామాలను పైలెట్గా తీసుకొని ఈ సర్వే నిర్వహిస్తున్నామని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.సోమవారం నడింపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరి శీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి సంబంధించి న అన్ని భూములకు సర్వే నిర్వహిస్తామని అది కూడా భూమి హక్కుదారుల సమక్షంలోనే సర్వే జరుగుతుందని తెలిపారు.దీనిపై అభ్యంతరాలను అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. రీసర్వే ద్వారా భవిష్యత్తులో హక్కుదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన నెంబర్ ఇవ్వటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి, ఎమ్మార్వో పద్మావతి,ఆర్ఐ మౌనిక,సర్వేయర్ పి.శ్రీనివాసరావు,రెవిన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

సింగరకొండ హుండీ ఆదాయం రూ.27,98,895

విశాలాంధ్ర - అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానానికి హుండీ ద్వారా వచ్చిన కానుకలను సోమవారం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు.రూ.27,98,895 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో తిమ్మనాయుడు తెలిపారు.రూ.91,183 వేల రూపాయలు అన్నదానానికి విరాళాలు వచ్చినట్లు తెలిపారు.అద్దంకి డివిజన్ దేవాదాయశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో హుండీ కానుకలను లెక్కించారు.

ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చిన్నారులలో వచ్చే వివిధ రకాల ఆరోగ్య రుగ్మతలకు నులిపురుగులే ప్రధాన కారణమని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కావూరు వినయాశ్రమం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ శరీరంలో నులిపురుగుల వ్యాపి వలన ఎదుగుదల మందగించి రక్తహీనత జ్ఞాపక శక్తి తగ్గుట తదితర సమస్యలు ఏర్పడతాయన్నారు.దీని నివారణకు కాను ప్రతి ఒక్కరు నులి పురుగులు నివారణ ముందును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం డి వార్మింగ్ ముందును ఉచితంగా పంపిణీ చేస్తుందని దీనిని ప్రతి ఒక్క విద్యార్థి తప్పక తీసుకొని వారి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల మందును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.పురుషోత్తం, ఆర్డిఓ రామలక్ష్మి,ప్రిన్సిపాల్ నాగమణి,ఎమ్మార్వో సీహెచ్ పద్మావతి,ఆర్ఐ మౌనిక,కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సాలెహా జుబేర్, అబ్దుల్,సమద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములు ఇవ్వాలి

ఆర్ఐ సలీంకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములు ఇవ్వాలని మండల సీపీఐ నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సలీంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణ ప్రాంతంలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలను నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం జరిగిందని, అప్పటి ప్రభుత్వాన్ని నీలదీసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల హయాంలో భాగంగా గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు భూమి ఇళ్ల స్థలం ఇవ్వాలని, భూములేని పేదలకు ప్రభుత్వ భూమిని పట్టాలుగా ఇవ్వాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో అసైన్మెంట్ కమిటీలు పునరుద్ధరించాలని, భూమి లేని పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, అటవీ బంజరు భూములను గిరిజనులకు పంచాలని, గత ప్రభుత్వంలో పౌరసరఫరాల బియ్యం వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీ చేసిన విధంగా పంపిణీ చేయాలని, ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్న భూ భకాసురులపై తగిన చర్యలు తీసుకొని వారి నుండి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ గిద్దలూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోసెఫ్, గిద్దలూరు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ధాకాల పుల్లయ్య, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు వేల్పుల అంకయ్య, సీపీఐ తురిమెల్ల కార్యదర్శి జే అంకయ్య, మోక్షగుండం కార్యదర్శి ఎం కొండయ్య, కంబం మండల కార్యదర్శి వేలం శ్రీనివాసులు, నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి రాతం యోగయ్య, నల్లబోతుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బబ్బేపల్లికొండను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు

విశాలాంధ్ర - మార్టూరు : జిల్లా అటవీ రెవెన్యూ శాఖల మధ్య గత కొంతకాలంగా నడుస్తున్న వివాదం నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం బబ్బేపల్లికొండ ప్రాంతాన్ని జిల్లా రెవెన్యూ అటవీ మైనింగ్ అధికారులు పరిశీలించారు. బాపట్ల ఆర్డిఓ గ్లోరియా వివరాలు ఇలా ఉన్నాయి. మార్టూరు మండలం బబ్బేపల్లి కొండ ప్రాంతమైన సర్వేనెంబర్ 387/ సి 11 లోని 357.27 ఎకరాల భూమి తమ శాఖకు చెందిందంటూ అటవీ, రెవెన్యూ అధికారుల మధ్య వివాదం నడుస్తుంది.ఈ నేపథ్యంలో కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలపై మూడు శాఖల అధికారులు కొండ ప్రాంతాన్ని పరిశీలించినట్లు ఆమె తెలిపారు.నివేదికను జిల్లా కలెక్టర్కు పంపనన్నట్లు ఆర్డీవో గ్లోరియా తెలిపారు.కొండ భూమిని పరిశీలించిన వారిలో ఆర్డీవో గ్లోరియా జిల్లా ఫారెస్ట్ అధికారి ఎల్.భీమన్న, వేటపాలెం,కూకట్లపల్లి ఫారెస్ట్ అధికారులు వెంకటేశ్వర్లు, రమేష్,తహసీల్దార్ ప్రశాంతి, మైనింగ్ సర్వే సిబ్బంది స్థానిక అధికారులు పాల్గొన్నారు.

ఫిట్‌నెస్ ఫెస్టివల్‌లో అజయ్‌కుమార్ స్వర్ణం కైవసం

విశాలాంధ్ర - మార్టూరు : తెలంగాణ ఫిట్‌నెస్ ఫెస్టివల్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ ఆర్మీ రీజనింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీల్లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రోత్సా హంతో జీరా అజయ్ కుమార్ పోటీల్లో ప్రథమ బహుమతి స్వర్ణ పథకం అందుకున్నారు. దీంతో గ్రామం మండలంలోని ప్రజలు అభినందించారు.

చందుకు నంది పురస్కారం

విశాలాంధ్ర - మార్టూరు : మండల కేంద్రం మార్టూరులో అమ్మ అనాథ ఆశ్రమం నిర్వహిస్తున్న గుంటుపల్లి చందుకు అరుదైన పురస్కారం దక్కింది. చందు సేవలను గుర్తించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వాహకులు హైదరాబాద్ ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నంది పురస్కారం అందజేసి సత్కరించి సన్మానించారు.నంది అవార్డును హైదరాబాదుకు చెందిన మోర్దు సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్,వంశీ టీవీఅధినేత వంశీకృష్ణ చేతుల మీదుగా చందు అందుకున్నారు. గుంటుపల్లి చందును ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన ప్రముఖులు అభినందించారు.

వైభవోపేతంగా ఆలయ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని పెద్ద అంబడిపూడి గ్రామంలో సీతారామ లక్ష్మణ హనుమ సహిత జీవధ్వజ శిఖరయంత్ర ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆగమ పండితులు పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రతిష్ఠ కార్యక్రమాలు ఆగమ అనుసారంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండే దీక్ష పూజలు,కళ్యాణ హోమాలు,గర్త పూజా న్యాసం,నిర్వహించి 8 గంటల 47 నిమిషాలకు సుముహూర్త యంత్ర ప్రతిష్ట,విగ్రహ ప్రతిష్ట,ప్రాణ ప్రతిష్ట, జీవనాధి కళాదివాసము,మహా కుంభాభిషేకం,మహా పూర్ణాహుతి శాంతికల్యాణం నిర్వహించారు.ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని ప్రతి పండగ వాతావరణం నెలకొంది.చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా భక్తులు భారీగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం పురస్కరించుకుని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిఐ కె.వెంకట రావు,ఎస్సై జీవి చౌదరి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

నూతన మెస్ ప్రారంభం

విశాలాంధ్ర-కొమరోలు : బేస్తవారిపేట - కంభం హైవేలో కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మంచి రుచికరమైన పదార్థాలతో ప్రజల మన్ననలు పొంది ఆర్థిక లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కంభం, బేస్తవారిపేట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.